## గురుకుల పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పద మృతి

**జిన్నారం, నవంబరు 2, ప్రభాతవార్త:** గిరిజన గుకుకుల పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పద మృతి చోటు చేసుకుంది. పాఠశాల సెక్యూరిటీ గార్డు నరసింహ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల గురుకుల పాఠశాలలో 8వ తరగతిలో విద్యను అర్జిస్తున్న విద్యార్థి శైలేంద్ర (13) ఓ గదిలో హుక్కుకు ఉరివేసుకున్నట్లు గుర్తించారు. మంగళవారం రాత్రికి సెక్యూరిటీ గార్డు నరసింహ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు ఇక నిద్రకు ఉపక్రమించాలని సూచిస్తూ తలుపులకు గడియ వేస్తూ వెళుతున్న క్రమంలో ఓ గదిలో లైటు వెలుగుతుండటంతో అటుగా వెళ్లి చూడగా తలుపులకు గిడియ వేసి ఉంది. విషయాన్ని ప్రిన్సిపాల్ సాంబయ్య నాయక్ దృష్టికి తీసుకుపోగా ప్రిన్సిపాల్ అక్కడికి చేరుకుని తలుపులను నెట్టివేయగా గదిలోని హుక్కుకు విద్యార్థి వేలాడుతూ కానవచ్చాడు. విషయాన్ని ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వార సమాచారం అందించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరువు అస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## రేగోడ్ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**సంగారెడ్డి, నవంబర్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రేగోడ్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధ వారం నాడు మెదక్ డిఎంహెచ్ఓ విజయ నిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని గదులను తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా ఆస్పత్రి రికార్డులు పరి శీలించారు. ప్రతి ఒక్క సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చే రోగులకు మందులు, ఇంజక్షన్స్ అవసరం ఉన్నటువంటివి అందించాలని తెలిపారు. అన్ని మందులు ఉన్నాయలేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## వెంచర్లో రిజిస్ట్రేషన్లు ఆపండి

### సబ్‌రిజిస్ట్రార్‌కు నోటీసులో పేర్కొన్న ఇరిగేషన్ ఏఈ

**వార్తకు స్పందన**

**జోగిపేట, నవంబర్ 02,ప్రభాతవార్త:** గత కొద్దిరోజులుగా వెంచర్ల ఏర్పాటులో నిబంధనలు అందోలు చెరువు ఆయకట్టు కింద డిస్ట్రిబ్యూషన్ కెనాళ్లు మూసివేసి వెంచర్లు వేస్తున్నారంటూ రాస్తున్న కథనాలకు ఇరిగేషన్ శాఖ అధికారులు స్పం దించారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటి పరిధిలో వెంచర్లు ఏర్పాటు చేస్తున్న స్థలాలను పరిశీలించి, అందులో డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ ఉన్నాయా లేదా అనే వివరాలు గుర్తించి, ఒకవేళ చెరువుకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు ఉండి వాటిని మూసివేస్తే, అలాంటివాటికి నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే రెం డు వెంచర్లకు నోటీసులు జారీ చేసిన ఇరిగేషన్ అధికారులు తాజాగా జోగిపేట హౌజింగ్‌బోర్డు కాలనీకి ఎదురుగా అందోలు గ్రామానికి చెందిన సర్వే నెంబర్లు 118.119,329లలోని భూమిలో ఏర్పాటు చేసిన వెంచర్‌కు నోటీసు జారీ చేసినట్లు అందోలు ఇరిగేషన్ ఎఇ మజర్ తెలిపారు. ఈ నోటీసు ప్రతిని అందో లు-జోగిపేట మున్సిపల్ కమీషనర్‌కు, డిప్యూటి ఇఇ ఇరిగేషన్ అందోలు సబ్‌డి విజన్‌కు, తహాశీల్దారు అందోలు అందచేయటంతోపాటు జోగిపేట సబ్ రిజిస్ట్రా ర్‌కు అందచేసి, ఈ వెంచర్‌కు అవసరమైన క్లియరెన్స్ వచ్చేవరకు ఇందులో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా ఆపాలని కోరినట్లు అందోలు ఇరిగేషన్ ఎఇ మజర్ తెలిపారు.



వెంచర్‌కు నోటీసు జారీచేసిన ఇరిగేషన్ ఎఇ



సుల్తాన్‌పూర్ టోల్‌గేట్ సమీపంలో రాహుల్ బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -జిల్లా వైద్యాధికారి విజయనిర్మల



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న విజయనిర్మల

**పెద్దశంకరంపేట, నవంబర్2 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెదక్ జిల్లా వైద్యాధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రసూతి గది, వ్యాక్సినేషన్ గది, ల్యాబ్, .ఊతన భవనాన్ని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. మండల పరిధిలోని సబ్ సెంటర్లలో మందులు ఉన్నాయా, లేదా అని వైద్య సిబ్బందిని అడిగి ఆమె వివరాలు తెలుసుకున్నారు. పెద్దశంకరంపేట మండల వైద్యాధికారి వినయ్‌పై ఫిర్యాదులు రావడంతో అతడిని చిన్నశంకరంపేట వైద్యాధికారిగా నియమించామని తెలిపారు. త్వరలోనే ఇక్కడ నూతన వైద్యాధికారిని నియమిస్తామన్నారు. ఇక్కడ ప్రసవాల సంఖ్య మెరుగ్గానే ఉందన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారిగా విజయనిర్మల బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మొదటిసారి పెద్దశంకరంపేటకు రావడంతో వైద్య సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సారిక, వైద్య సిబ్బంది భూమయ్య, సాయిలు, రామ్మోహన్, వెంకటేశం, శివప్రసాద్, సంపూర్ణ, శ్రీదేవి, కమల తదితరులు పాల్గొన్నారు.

## విఠల్ దారుణ హత్య

### -భూతగాదాలే హత్యకు కారణమా!
### -నిందితులను త్వరలోనే పట్టుకుంటాం
### -సిఐ రామక్రిష్ణారెడ్డి



హత్యకు గురైన విఠల్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ,ఎస్ఐలు

**మనూర్, నవంబరు 2, ప్రభాతవార్త:** గొడ్డలితో దాడి చేసి వ్యక్తిని అతిదారుణంగా హత్య చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలంలోని దుదగొండ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. సిఐ రామక్రిష్ణారెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బోరంచ గ్రామానికి చెందిన ఈ విఠల్ (55) తన వ్యవసాయ పొలంలో పండిన కొత్తమీర పంటను కోసుకుని అమ్మకానికై ద్విచక్ర వాహనంపై నారాయణఖేడ్ మార్కెట్‌కు వెళుతున్న క్రమంలో దుదగొండ గ్రామ శివారులో ప్రధాన రోడ్డుపై విఠల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి గొడ్డలితో దారుణంగా దాడి చేసి హతమార్చారు. విషయం తెలుసుకున్న సిఐ రామక్రిష్ణారెడ్డి, ఎస్ఐ లక్ష్మణ్‌లు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని డాగ్ స్క్వాడ్‌ను రప్పించి సమీక్షించారు. మృతుడికి భార్య బుజ్జమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. భూతగాదాల కారణంతోనే బంధువులే మాటు వేసి హత్య చేశారని తెలుస్తోంది. మృతుడి భార్య బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ వివరించారు. త్వరలోనే నింధితులను అదుపులోకి తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనఖీ

**అల్లాదుర్గం, నవంబర్ 2, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నాడు మెదక్ డిఎంఅండ్‌హెచ్‌వో విజయ నిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, రిజిస్టర్‌లను, కోవిడ్ వ్యాక్సి న్ ప్రక్రియను పరిశీలించారు. అలాగే గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్యం అందించి, వారికి తగిన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. అలాగే ఆరోగ్యకేంద్రంలో ఇప్పటివరకు నమోదు చేసిన రోగుల వివరాలనున అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు దివ్యజ్యోతి, పాషా, సంతోస్, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనఖీ చేస్తున్న మెదక్ డిఎంఅండ్‌హెచ్‌వో

## అందోలులో కాంగ్రెస్ నేతల హడావుడి

### రాహుల్ జోడోయాత్రకు ఘనస్వాగతానికి సన్నాహాలు
### రహదారి వెంట రాహుల్‌గాంధీ కటౌట్లు, ఫ్లెక్సీలు

**జోగిపేట, నవంబర్ 02,ప్రభాతవార్త:** అందోలు నియోజవకర్గంలో బుధవారం నాడు సాయంత్రానికి ప్రవేశించనున్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఘణమైన స్వాగతాన్ని పలికేందుకు అవసరమైన ఏర్పాట్లు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. దామోదర్ రాజనర్సింహ అందోలులో తన మార్కు పబ్లిసిటీని రాహుల్ గాంధీకి పరిచయం చేసేలా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగే దారి పొడుగునా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలను భారీ సంఖ్యలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ పదవుల్లో ఉన్నవారు, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీకి తమ ఫ్లెక్సీలు కనిపించేలా విస్తృతంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. జోగిపేట పట్టణంలో అయితే ఫ్లెక్సీలు పెట్టడానికి స్థలం దొరకలేనంత పరిస్థితి నెలకొంది. ఇక్కడి మున్సిపాలిలిటలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, పట్టణానికి చెం దిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇకపోతే జోగిపేటకు చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు భారీస్థాయిలో కటౌట్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇకపోతే కేవలం ఈ ఫ్లెక్సీలకే పరిమితంకాకుండా రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రతీ గ్రామం నుంచి యువత పెద్దసంఖ్యలో పాల్గొనేలా దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రతీగ్రామంవద్ద కేవలం యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతీ గ్రామం వద్ద కనీసం ఐదువందలమందికి తక్కువకాకుండా ఉండేలా చూసుకోవాలని, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలుకూడా ఉండాలని, మొత్తానికి అందోలు నియోజకవర్గంలో రాహుల్‌గాంధీ పాదయాత్ర అడుగడుగునా ప్రజానీరాజనాలతో అప్రతిహతంగా సాగేలా దామోదర్ రాజనర్సింహ ప్రణాళిక సిద్ధంచేసి కార్యకర్తలు, నాయకులకు సూచించారు. ఈ క్రమంలో గత వారం రోజులుగా అందోలు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల హడావుడి కొనసాగుతుంది.

### అంతర్జాలంలో అవినీతి చేష్టలు ..

## ప్రజల్లారా బహుపరాక్

### -కౌన్‌బనేగా కరోడ్‌పతి పేరిట జేబులు గుల్ల..
### ఓఎల్‌ఎక్స్‌ప్రకటనలతో సొమ్ములకు కత్తెర
### -ప్రజలకు అవగాహన కల్పించే దిశలో సిఐ కిరణ్



పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న సీఐ కిరణ్ (ఫైల్)

**హుస్నాబాద్,నవంబరు02,ప్రభాతవార్త :** సామాజిక మాద్యమాల్లో రోజు రోజుకి మోసాలు పెరిగిపోతున్నాయి.ఒకప్పుడు సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ఆన్‌లైన్‌లో మోసాలు లక్ష్యంగా చేసుకునేవారు.కాని ప్రస్తుతం ఇది ఉన్నత స్థాయి మోసంగా మారింది.ఈ సైబర్ నేరాల బారిన చదువుకోని వారితో పాటు విద్యావంతులు,పోలీసులు,ప్రజాప్రనిధులు అనే తేడా లేకుండా ఎంతో మంది బలైపోతున్నారు.ఈ మోసాల పట్ల పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రజలను చైతన్య పరిచేందుకు అనేక సదస్సులు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నప్పటికి అధిక లాభాల మోజులో పడిన కొందరు మోసపోతూనే ఉన్నారు.ఈ నేపద్యంలో అంతర్జాల మహిమలకు సామాన్యులు గురై దగా పడొద్దని హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్‌కుమార్ ప్రజలను హెచ్చస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రభతవార్తతో ముచ్చటిస్తూ సామాన్య ప్రజలను దోచుకుతినేందుకు పలు రకాలుగా మోసం చేసేందుకు మార్గాలు వెతుకుతూ బ్యాంక్‌లకు సంబంధించిన ఈకెవైసి అప్‌డేట్‌ను అడగటం అలాగే ఓటిపి నెంబర్ చెప్పండంటూ రాబట్టుకునే యత్నాలు చేస్తు బ్యాంక్‌లో సొమ్ములకు చిల్లులు పెట్టడం లాంటివి చేస్తున్నారని ఈ విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా వ్యవ హరిస్తూ ఇలా తొందరపాటులో జరిగిన పొరపాటును సరిదిద్దుకునేందుకు తక్షణమే సైబర్‌క్రైం నెం 1930ను సంప్రదించి సమాచారం ఇవ్వడం లాంటివి చేస్తూ సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని సిఐ కిరణ్‌కుమార్ సూచించారు. హుస్నాబాద్ ప్రాంతంలో ఇటీవల ప్రజలు మోసపోయిన అంశాలను కొన్నింటిని వివరించారు.సర్కిల్ పరిధిలో ఆయన బాద్యతలు చేపట్టినప్పటి నుండి ఎనమిది మంది సైబర్ మోసానికి గురై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు.సాంకేతిక పెరుగుతున్నా కొద్ది ఆన్‌లైన్ మోసాలు ఎక్కువైతున్నాయని,ఈ నేరాలకు పల్పడుతున్న వ్యక్తులు ఎప్పటికప్పుడు నూతన విధానాన్ని మార్చుకుంటూ సామాన్య ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులను చూస్తే అవగతమౌతుందన్నారు.సర్కిల్ పరిధిలో ప్రజలు ఎవరు కూడా అధిక లాభాల వస్తాయని,బ్యాంకుల నుండి ఫోన్ చేస్తున్నామని తమ వ్యక్తిగత వివరాలు,ఆధార్‌నంబర్,ఏటిఎమ్ పిన్ నంబర్లు చెప్పకూడదన్నారు.ఇక కరోనా అనంతరం ప్రజలు ఎక్కువ ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారని ఇలాం టి షాపింగ్ చేసేవారికి ఆఫర్ల పేరుతో క్యాష్ బ్యాక్,గిఫ్ట్‌వోచర్లు అంటూ ఫోన్లకు మెసేజ్‌లు పెట్టి అట్టి క్యాష్ బ్యాక్ పొందాలంటే కొంత మెత్తం ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని కోరి,తర్వాత తమ అకౌంట్‌కు నగదు బదిలీ చేస్తున్నామని దానికోసం జీఎస్టితో పాటు ప్రాసెంసింగ్ చార్జీలు చెల్లించాలని చెప్పి మోసాలకు గురి చేస్తున్నారన్నారు.

అంతర్జాలంలో వాట్సాప్‌లో ఎస్కార్ట్ పేరిట దిగంబర దృశ్యాలు పెట్టి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఈ విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతి పేరిట సైతం ఇటీవల సర్కిల్ పరిధిలో 25లక్షలు గెలుచుకున్నారని చెప్పి బాదితుని నుండి మూడు లక్షల రూపాయల వరకు వసూల్లు చేసినట్లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా,వాట్సప్‌లలో లింక్‌లు పంపిచిన వాటిని వాటిని క్లిక్ చేసి మోసపోవద్దన్నారు.ఒకవేల తెలిసి తెలియక అకౌంట్ నుండి సైబర్ నేరగాళ్ల డబ్బును దొంగిలించినట్లయితే గంట నుండి 24 గంటలలోపు 1930,100 నంబర్లకు లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే హుస్నాబాద్‌లో ఇతరత్రా మూఢనమ్మకాలపై,వాహనాలపై ప్రయాణించే వారి భద్రతకు సబంధించి కూడా ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ వ్యాఖ్యానించారు.

## జననేతకు ఘన స్వాగతం పలుకుదాం

**సంగారెడ్డి, నవంబర్ 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన "భారత్ జోడో యాత్ర"లో భాగంగా ఈ నెల 3వ తేదినాడు అందోల్ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంన్నందున ఘన స్వాగతం పలికెందుకు మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు రేగోడ్ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు, నూతనంగా ఏర్పడిన వివిధ గ్రామాల అన్ని కమిటీల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఉపాధ్యక్షులు, ప్రధాన సలహాదారులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కోశాధికారులు, అభిమానులు అందరు మండల కేంద్రమైనటువంటి రేగోడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు రేపు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకోగలరని మండల అధ్యక్షులు దిగంబర్ రావు పటేల్, పిసిసి సభ్యులు మున్నూర్ కిషన్, జెడ్పిటీసీ అలిగే యాదగిరి, కో-ఆప్షన్ మెంబర్ చోటు బాయ్ ప్రతికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం రేగోడ్ నుండి అందరూ కలిసి సుమారుగా 1 గంటల ప్రాంతంలో ఇక్కడి నుండి బయలుదేరి శివ్వంపేట బ్రిడ్జి వద్దకు 3 గంటలకు చేరుకొని రాహుల్ గాంధీ కి ఘన స్వాగతం పలికి అక్కడి నుండి పాదయాత్రగా బయలుదేరి శివ్వంపేట వద్ద జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లిఖించబోయే ఘన విజయానికి జన ప్రభంజనమే సాక్ష్యమని నిరూపిద్దామని రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కాంగ్రెస్ సభ్యులు

## టిఆర్ఎస్ దిష్టి బొమ్మ దహనం



టిఆర్ఎస్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకుల దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** మనుగోడు శాసన సభ ఉప ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తూ బుధవారం పట్టణంలో బిజెపి నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని ఐబి ముందు జాతీయ రహదారిపై టిఆర్ఎస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. టిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, అసెంబ్లి కన్వీనర్ కె జనార్ధన్‌రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధీర్ బండారి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చల్ల ప్రభాకర్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు వేణు ఖండికే, బస్వరాజ్‌స్వామి, బండి వెంకట్, బక్కయ్య గుప్తా, కార్యదర్శి శివసాయి, యువ మోర్చా అధ్యక్షులు దినేష్ యాదవ్, నాయకులు మనోజ్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, డి మాణిక్, శ్రీకాంత్, అవినాష్, శివ, నందు, పూల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### హత్నూరలో..



దౌల్తాబాద్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మండల బిజెపి సభ్యులు

**హత్నూర, నవంబర్ 2, ప్రభాతవార్త:** మనుగోడు నియోజకవర్గం పలివెల గ్రామంలో బిజెపి ప్రచారం నిర్వహిస్తున్న జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పై దాసి చేసిన తెరాస గుండాలకు వ్యతిరేకంగా హత్నూర మండలం దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తాలో బుధవారం నాడు కేసీఆర్, తెరాస రాష్ట్ర దిష్టిబొమ్మలను బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బిట్ల మహేష్ మాట్లాడుతూ కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ మునుగోడులో ఓడిపోతామని గ్రహించి బిజెపి నాయకులపై దాడులు చేస్తుందని బిజెపి పార్టీకి తెలంగాణలో రోజురోజుకు పెరుగుతున్న ప్రజాధారణ చూసి ఓర్వలేక పోతుందని ఎద్దేవా చేశారు. ఈటెల రాజేందర్, బిజెపి నాయకులపై దాడుల నిర్వహిస్తే తెలంగాణ అగ్నిగుండంగా మారుతుందని బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి వరిగుంతమ్ శంకర్, వరుణ్, ప్రవీణ్ గౌడ్, బిజెపి మండల ప్రధానకార్యదర్శులు నవీన్, హన్మంత్, బిజెవైయం అసెంబ్లీ కన్వీనర్ నిఖిల్ గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు చంద్ర గౌడ్, బిజేపీ మండల నాయకులు, ఎర్ర సతీష్, ముత్యాలు, కొలని రవి, రాజేష్, తోట రాజు, కుమార్, గోవిద్, నాగరాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి మున్సిపాలిటీలో..



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొ్మను దహనం చేస్తున్న జిల్లా బిజెపి సభ్యులు

**సంగారెడ్డి , నవంబర్ 2, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ పైన, కార్యకర్తలపైన టిఆర్ఎస్ నా యకుల దాడి నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలో బిజెపి పట్టణ అధ్య క్షులు రవిశంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దాడులకు, డబ్బులు బెట్టికొనాలని చూసిన అక్కడ ప్రజలు టిఆర్ఎస్ వారిని తిరస్కరించడంతో బిజెపి నాయకులపై దాడులు చేయడాన్ని ఖండిస్తూ ఇకనైనా ఈ దాడులను ఆపకపోతే రాబోయే రోజుల్లో తగినమూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి హనుమంత్‌రెడ్డి, ఎల్ మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రాష్ట్ర నాయకులు, సురేందర్, వాసు, డాక్టర్ అరుణ, జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు అశ్వంత్, గురునాథ్, పోలీస్ శేఖర్, లక్ష్మి మనా, ఈశ్వరిరెడ్డి, సంగారెడ్డి మండల అధ్యక్షులు పాపయ్య, మణికంఠ, సాయి, వీరేష్, వినోద్ కుమార్, పవన్, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సంగారెడ్డి, నవంబర్ 2, ప్రభాతవార్త:** కొత్వాన్‌పల్లికు చెందిన సంగయ్య ఆకస్మికంగా గుండె పోటుతో మృతిచెందాడు. ఆ కుటుంబానికి పెద్దది క్కు కోల్పోవడంతో, టిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు కృష్ణ బుధవారం ఆ కుటుంబాన్ని పరామార్శించడం జరిగింది. అనంతరం ఆ కుటుంబం ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని మృతుని భార్య మహేశ్వరి, కుమారుడు రాజు లకు 10వేల రూపాలయ ఆర్థికసహాయం అందజేశారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## రైతుల సంక్షేమానికే కొనుగోలు కేంద్రాలు

**-మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి**

**మెదక్, నవంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి పగపతి అన్నారు. బుధవారం హవేళిఘనపూర్ మండల పరిధిలోని రాయిన్‌చెరువు, లింగసాన్‌పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, ఎంపిటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి మాణిక్యరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు మంద శ్రీహరి, మహిపాల్‌రెడ్డి, తెరాస పార్టీ మండల నాయకులు మేకల సాయిలు, మెదక్ ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ప్యాక్స్ సొసైటీ డైరెక్టర్ కసిరెడ్డి సిద్దిరాంరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేశ్



ఆరేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమేశ్

**పాపన్నపేట, నవంబరు 2, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ త్యార్ల రమేశ్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరేపల్లి, యూసూఫ్‌పేట గ్రామాల్లో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేశ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంలో తాళ్లు, పొల్లు లేకుండా తేమ శాతం తక్కువగా ఉండేటట్లు రైతులు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిరుడి జ్యోతి సాయిలు, తహసీల్దార్ మహేందర్, ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ బాలక్రిష్ణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు : తహసీల్దార్



మదూర్‌లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్ధార్ రాజేశ్వర్‌రావు సూచించారు. బుధవారం మల్లుపల్లి, గవ్వలపల్లిలో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే జంగరాయి, చందాపూర్‌లలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ క్రిష్ణగౌడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మదూర్, సంగాయపల్లి, కోండాపూర్ గ్రామాలలో మదూర్ సోసైగా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, వ్యవసాయాధికారి లక్ష్మణ్, ఆర్ఐ శ్రీహరి, మదూర్ వైస్ చైర్మన్ యాదగిరి, సర్పంచులు నరసమ్మ, సాయిలు, జ్యోతి, లక్ష్మీ, శశిరేఖ, సాన సాయిలు, నాయకులు యాదవరావు, లింగంగౌడ్, తోట రమేష్, సీఈవో కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే దాడులు



కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** ఓటమి భయంతోనే టీఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆరోపించారు. బుధవారం మెదక్-చేగుంట రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పోతుందన్నారు. ఈటల రాజేందర్, బిజెపి నాయకులపై దాడులకు పాల్పడితే ఉరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరెందర్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు మూర్తి అశోక్, వనం నర్సింలు, మేడి స్వామి, మూర్తి శంకర్, మంజూల, వెంకన్న, సయ్యద్, మంజూల, మహెందర్, భూపాల్, ప్రవీణ్, స్వామి, పోచయ్య, గంగాధర్, శేఖర్, ఎల్లం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే వాచ్‌మెన్ ఆత్మహత్య

**-ఎస్ఎఫ్ఐ నేత జగన్**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లాకేంద్రంలోని గీతా కాలేజీలో వాచ్‌మెన్‌గా ఉంటున్న సంజీవ్ ఎలా చనిపోయాడనే విషయాన్ని బయటపడకుండా యాజమాన్యం కప్పిబుచ్చిందని ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాలేజీ యాజామాన్యాన్ని అడిగితే ఏమి తెలియదన్నట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. కాలేజీలో సీసీ కెమెరాలు ఉన్నప్పటకీ విషయాం బయటపడకుండా చేశారని, వాచమెన్ చనిపోయి నెలరోజులు అవుతుందని, ఎవరికీ తెలియకుండా మృతదేహాన్ని బయటకు పంపించారని చెప్పారు. కాలేజీలోకి మద్యం సరఫరా అవుతుందని, యాజమాన్యం తప్పు చేసినందునే ఏమి మాట్లాడటం లేదన్నారు. కాలేజీపై కలెక్టర్ జోక్యం చేసుకొని ఎంక్వయిరీ చేయాలని కోరారు. లేనిపక్షంలో కాలేజీ ఎదుట ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్

# ఈటలపై దాడికి నిరసనగా బిజెపి ధర్నా



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు.



మాట్లాడుతున్న సందీప్‌కుమార్



వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** మునుగోడు శాసనసభ ఉప ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ గుండాలు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై చేసిన భౌతిక దాడి హేయనీయమని బీజేపీ నేతలు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షులు గోరెపల్లి సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్‌కుమార్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, నాయకులు నరేష్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడిని నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ గుండాలు బీజేపీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై చేసిన దాడి హేయనీయమని అన్నారు. మునుగోడులో బీజేపీ అభ్యర్థి గెలుపు సంకేతాలను జీర్ణించుకోలేక భయంతోనే టిఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, టిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పద న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు సాహు శ్రీలత, కౌన్సిలర్ బంటారం లావణ్య, నాయకులు బంటారం భద్రేశ్వర్, దోమ కృష్ణ, భాను పవార్, రామ్ జీ, శ్రీనివాస్, మహేష్, నీరటి రవి, ప్రహ్లద్‌రావు, రాంచదర్, ప్రకాష్, సతీ ష్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెరాస ప్రభుత్వం చేస్తున్న గూండా రాజకీయాలు మానుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్ హెచ్చరించారు. మునుగోడు నియోజకవర్గంలోని పలవెల గ్రామంలో ఈటెల రాజేం దర్‌పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తు బుధవారం పెద్దేముల్‌లో తెరాస ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ప్రజాస్వామికంగా ప్రచారం చేస్తున్న సమయంలో తెరాస ఎంఎల్‌సి పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వారి అనుచరులతో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై, బిజెపి కార్యకర్తలపై, వారి వాహనాలపై రాళ్ళతో, కర్రలతో దాడిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. తెరాస నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన రాబోయే రోజులలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేవైఎం కార్యదర్శి రమేష్‌సాగర్, ఎస్‌సి మోర్చా ఉపాధ్యాక్షులు భూమె నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి హరీష్‌గౌడ్, రాము, సోషల్ మీడియా కో కన్వీనర్ యాదయ్యగౌడ్, ప్రదీప్, శేఖర్, పాల్గొన్నారు.

**పూడూరు మండలంలో**

**పూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా మంగళవారం ప్రచారం నిర్వహి స్తున్న బిజెపి నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ పార్టీ నాయకులు జరిపిన దాడికి నిరసనగా బుధ వారం పూడూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షు డు జాజుల అనీల్ అద్వర్యంలో బిజెపి శ్రేణులు నిరసన కార్య క్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా పూడూరు ప్రధాన కూడలిలో సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీస్ జులుం నశించాలి, సిఎం కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు వెంకటయ్య ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, రాజు, మాణిక్యం, అనంతయ్య, శేఖర్, వేణు గోపాల్‌చారి, అనీల్ కుమార్, కంకల్ రవీందర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మర్పల్లి మండలంలో**

**మర్పల్లి నవంబర్ 2 ప్రభాతవార్త :** మునుగోడులో ఈటల రాజేందర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం మర్పల్లి మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తలు ధన్నా నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు రోడ్డుపై బైఠాయించారు మండల బిజెపి అధ్యక్షులు మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతు మునుగోడులో ఓడి పోతామనే భయంతోనే దాడులు చేస్తున్నారని అన్నారు దాడులు చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలపై వెంటనే చర్యలు తీసు కోవాలని వారు డిమాడ్ చేశారు. ఎన్ని దాడులు చేసిన బిజెపి విజయాన్ని అపలేరని అన్నారు టిఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు సరైన బుద్ది చెపుతారన్నారు ఉప ఎన్నికల్లోనే కాదు వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపడం కాయమన్నారు కార్యక్రమంలో రమేశ్వర్‌రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్, నవంబర్ 2, ప్రభాతవార్త :** మునుగోడు శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకు లు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ పార్టీ గుండాల దాడికి నిరసనగా మండల బిజెపి అధ్యక్షులు నర్సిములు ఆధ్వర్యంలో జాతీయ రహదారి 163 పై కెసిఆర్ చిత్రపటంకు నిప్పంటించి రోడ్డుపై నిరసన తెలిపారు. మునుగోడులో బిజెపికి పెరుగుతున్న అదరణ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నరని, దమ్ముంటే ప్రజాస్వామిక పద్ధతిలో గెలిచి చూపించాలని అన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మరి కొందరు తమ అనుచరులతో ముందస్తు వ్యూహంలో భాగంగా సంచులలో రాళ్లు తీసుకువచ్చి ఈటెలపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడి అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగురావు, తాలుక ఐటీసెల్ సోషల్ మిడియా కోకన్వీనర్ ముకుంద, ఉపాధ్యాక్షులు రాజు, ఓబిసి మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్, కిసాన్‌మోర్చ ఉపాధ్యాక్షులు రామయ్య, అనిల్ నాయక్, భీమనాయుడు, వెంకటయ్య పాల్గొన్నారు.



దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి కార్యకర్తలు



రోడ్డుపై నిరసన తెల్పుతున్న బిజెపి నాయకులు

**కొడంగల్‌లో**

**కొడంగల్, నవంబర్ 2 ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకుల దాడి హేయమైన చర్య అని బీజేపీ సీనియర్ నాయకులు పున్నంచంద్‌లాహోటీ, పార్టీ జిల్లా కార్యదర్శి కె. చంద్రప్ప తదితరులు అన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడికి నిరసనగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమిని గ్రహించిన టీఆర్ఎస్ నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తు ఎమ్మెల్యే ఈటెలపై దాడికి పాల్పడడం జరిగిందన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు టీఆర్ఎస్ పార్టీకి వ్యతి రేకంగా నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరాటే శ్రీను పాల్గొన్నారు.

# రేపు శంషాబాద్‌లో సదరు ఉత్సవాలు

**-హాజరుకానున్న ప్రముఖులు...భారీ ఏర్పాట్లు**

**శంషాబాద్ నవంబర్2, ప్రభాతవార్త :**

శంషాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సదరు ఉత్సవాలను శుక్రవారం రాత్రి నిర్వహించాలని నిర్ణయించినట్లు యాదవ సంఘం అధ్యక్షుడు నాన్నవాళ్ల కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ బండి శ్రీకాంత్ యాదవ్, ఆయిల్ బోయిన కృష్ణ యాదవ్, పిల్లనగోయిల జ్ఞానేశ్వర్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ... శుక్రవారం సాయంత్రం సదర్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జైపాల్ యాదవ్, బడుగు లింగయ్య యాదవ్, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవ సోదరులు తమ పశు సంపద అయిన దున్నపోతులను అందంగా అలంకరించి సదర్ వేడుకల్లో వాటితో విన్యాసాలు చేయిస్తారని వివరించారు. యాదవ సోరులతో పాటు మున్సిపల్ మండల ప్రజలందరూ ఇందులో పాలుపంచుకోవాలని కోరారు.



షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాజ్యసభ మెంబర్ బడుగు లింగయ్య యాదవ్‌కు ఆహ్వానం పత్రం అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

## టిఆర్ఎస్ ఓటమి భయంతోనే ఈటల కాన్వాయ్‌పై దాడి

**-బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య**



**చౌడాపూర్ నవంబర్2, ప్రభాతవార్త :** మునుగోడ్ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ ఓటమి భయంతోనే హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారని, దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అన్నారు. ఈటల కాన్వాయ్‌పై భాజపా ప్రచార రథాలపై, కార్యకర్తలపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడికి నిరసనగా, రాష్ట్ర భాజపా ఆదేశాలకు మేరకు చౌడపూర్ మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, రామాంజనేయులు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకుడు జనార్ధన్ , యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, శ్రీను, నరేశ్ ముదిరాజ్, గోపాల్, చెన్నయ్య, రమేష్, చరణ్, శివకుమార్, నరేష్, పటేల్, భీమయ్య, మహేష్, పాల్గొన్నారు.

## యాదవుల ఐకమత్యానికి ప్రతీక సదర్ సమ్మేళనం



సదర్ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ్ సంఘం నాయకుల

**యాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి శ్రీ మల్లిఖార్జునస్వామి యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యాదవుల సదరు సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సిఐ లింగయ్య, ఎస్ఐ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐకమత్యానికి ప్రతీక సదర్ సమ్మేళనమన్నారు. సదర్ కార్యక్రమం నిర్వహించిన యాదవ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లతో అందంగా ముస్తాబు చేసిన దున్నారాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదవ్ సంఘం వారు మాట్లాడుతూ యాదవులకు సదరు ఉత్సవం లక్ష్మీ పూజ వంటిదన్నారు. దున్నపోతులను, ఆవులు, గొర్రెలను అన్నం పెట్టే తల్లులుగా భావిస్తామన్నారు. సదరు ఉత్సవం రోజున దున్నలకు శు భ్రంగా స్నానం చేయించి పూలదండలతో అందంగా అలంకరించి పండుగలా జరుపుకుంటామన్నారు. ఈ వేడుకను చూసేందుకు ఇతర గ్రామాల నుండి జనాలు భారీగా తరలివచ్చారు.

## ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

**-ఎస్ఐ అబ్దుల్ రవూఫ్**

**పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఐదుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు అయిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4050లను స్వాదీనం చేసుకొని కేసునమెదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య**



సెమినార్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

**కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త**

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో సెమినార్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టం-సవాళ్ళు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ఉపాధిహామీ కూలీల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ.600లకు పెంచాలని అలాగే 200 పనిదినాలు కల్పించాలన్నారు. ఆయా అంశాలపై నిర్వహించనున్న సెమినార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, సంఘం ఉపాద ్యక్షులు నరేందర్, కొత్తూరు చంద్రయ్య, దస్తయ్య, జగన్, వెంకటేష్, బాలు, సత్తయ్య, కాశప్ప, శకనప్ప, రాములు పాల్గొన్నారు.

## మరమ్మతుకు నోచుకోని ఘాన్నిమియా గూడ పోచమ్మ గుడి బోర్ వెల్



మరమ్మతుకు నోచుకొని బోరు వెల్ దృశ్యం

**శంషాబాద్ నవంబర్2, ప్రభాతవార్త :**

శంషాబాద్ మండలంలోని ఘాన్సీమియాగూడ గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న బోర్ వెల్ చెడిపోయి నెల రోజులు కావస్తున్నా దాన్ని మరమ్మతులు చేయించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ఈ బోర్వెల్ ద్వారా గ్రామంలోని మంచినీటి సరఫరా ట్యాంకుకు నీరు వెళ్తుందని దీనితో పాటు చుట్టుపక్కల ఇళ్లల్లోని ప్రజలు ఈ బోర్ నీటిని ఉపయోగిస్తూ ఉంటారని స్థానికులు తెలిపారు. బోర్ వెల్ చెడిపోయి దాదాపు నెల రోజులు కావస్తున్నప్పటికి దానిని మరమ్మతు చేయించడానికి ఎవరు ముందుకు రావడం లేదని గ్రామపంచాయతీ కార్యాలయంలో పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బోర్ వెల్ మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బస్తీవాసులు కోరుతున్నారు.

## 10 నుంచి డీఎల్‌ఎడ్, డీపీఎస్సీ విద్యార్థులకు వార్షిక పరీక్షలు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త:** డీఎల్‌ఎడ్, డీపీఎస్సీ 2020-22 సంవత్సరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు, అంతకుముందు శిక్షణ పూర్తిచేసి అనుత్తీర్ణత పొందిన విద్యార్థులకకు ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు వార్షిక పరీక్షలు నిర్వహించబడతాయని జిల్లా విద్యా శిక్షణా సంస్థ(డైట్) ప్రిన్సిపాల్ ఎస్. రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్లు సంబంధిత కళాశాలలో పొందగలరని, లేదా వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని ప్రిన్సిపాల్‌తో సంతకం చేయించుకోవాలన్నారు. హాల్ టికెట్లను బీఎస్ఈ. తెలంగాణ. జీవోవీ. ఇన్ వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ సాయం స్ఫూర్తిదాయకం

**-జిల్లా కలెక్టర్ నిఖిల**

**వికారాబాద్, నవంబర్ 02, ప్రభాతవార్త:**

భారీ వర్షాల కారణంగా ఇల్లు దెబ్బతిన్న వారికి తక్షణ సాయం అందించి బాధితులకు అండగా ఉంటున్న రెడ్ క్రాస్ సొసైటీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న నిస్సహాయులకోసం టార్పలిన్, వంట పాత్రలు, ఆరోగ్య సామాగ్రి కిట్ల ు బుధ వారం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా నిలిచి, విపత్తు సమయాల్లో విశిష్ట సేవలందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని అన్నారు. విపత్తు సమయాల్లో ప్రతి ఒక్కరు బాధితులకు అండగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి అశోక్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్, అడిషనల్ ఎస్పీ రషీద్, డిపిఓ మల్లారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సాయిచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త**

మండలంలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొడంగల్ పట్టణానికి చెందిన వినాయక ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు బాలప్రకాష్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ మాట్లాడుతు విద్యార్దుల విద్యాభివృద్దిలో భాగంగా వినాయక ట్రస్ట్ నిర్వహకులు విద్యార్దులకు చేయూత అందించడం హర్షణీయమన్నారు. ఇందుకుగాను ట్రస్ట్ నిర్వహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్దులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి...

**కొడంగల్ రూరల్, నవంబరు 2 (పభాతవార్త):**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబే ద్కర్ యువజన సంఘం కొడంగల్ అధ్యక్షుడు జగన్‌మోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు కొత్తూర్ చంద్రయ్య, కోస్గి దస్తప్ప, ఎర్ర రమేశ్, కేశవ్ తదితరులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన కూర రఘురెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం

**పూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త :**

పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని సైబేజ్ సంస్థ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ తెలిపారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామం లో సైబేజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ వారు రూ.5 లక్షల ఆర్థిక సహా యంతో మంజూరీ చేసిన ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణపు పనులను సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ సంస్థనుండి ఇదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బేంచీలు, కుర్చీలు అందజేశామని వివరించారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువు కొని ఉన్నత పదవులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ వెంకటేష్, ప్రధానోపాద్యాయులు అంజిలయ్య, ఉపాద్యాయులు రాము, నరేందర్, మజీద్, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

## గీతం మాధురికి డాక్టరేట్

**పటాన్‌చెరువు, నవంబరు 2, ప్రభాతవార్త:** వైవిధ్య నెట్ వర్క్‌లలో పరస్పర చర్యకోసం సాఫ్ట్‌వేర్ నిర్వహించిన రేడియో ఆధారిత కమ్యూనికేషన్ వాస్తవ వినియోగంపై విశ్లేషణ, దానిపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని మాధురి గుమ్మినేనికి డాక్టరేట్ వరించిందని పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ పి త్రినాథరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాదించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫోసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి మాధవి, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మాధురిని అభినందిం చారు.

## టిబి వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పోష్టికాహారం



టిబి వ్యాధి గ్రస్తులకు ఉచిత పోషకాహారాన్ని అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సదాశివపేట మండలానికి చెందిన టిబి వ్యాధి గ్రస్తులకు బుధవారం పోషకాహారం కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎ.శివకుమార్ చొరవతో గోకుల్‌దాస్ బజాజ్, నిజాంపూర్ జగదీశ్వర్‌లు దాతలుగా ముందుకు వచ్చారు. వీరి సహాయ సహకారాలతో టిబి వ్యాధిగ్రస్తులకు ఆరు మాసాలకు సరిపోను పోషకాహారాన్ని అందజేశారు. సమారుగా 50మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు వైద్య ఆరోగ్య శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రిదేవి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రాజేశ్వరి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కమ్యూనిటి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన వహించారు. సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ సుబ్రమణ్యం, వ్యాధి గ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్ర ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 2 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ నిర్వహి స్తున్న భారత్ జోడో యాత్ర ఈనెల 6వ తేదిన నారాయణఖేడ్ తాలుకాలోకి ప్రవేశించనున్నట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం డీసీసీ ప్రధానకార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి పెద్దశంకరంపేట, నిజాంపేట, మాసాన్‌పల్లి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పెద్దశంకరంపేట మండలంలోని కోలపల్లి వద్ద నుంచి ప్రారంభం కానున్న యాత్రకు సంబంధించిన వాటిపై తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ యాత్ర నారాయణఖేడ్ తాలుకా కోలపల్లిలో ప్రారంభమై మహదేవ్‌పల్లి శివారు వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈయన వెంట రాధాకిషన్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్,జయందర్,సాయిలు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై టిపిటిఎఫ్ విన్నపం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 2, ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ జిల్లా కమిటీ అధికారులకు వినతి చేయడమైనది. మొదటి సమ్మేటివ్ పరీక్షలు జరుగుతున్న సమయానికి కూడా చాలా పాఠశాలల్లో తగినంత ఉపాధ్యాయులు లేక అన్ని విషయాలు బోధించలేక, పరీక్షల మూల్యాంకన భారం మిగతా విషయ ఉపాధ్యాయులపై పడింది. ఉపాధ్యాయులు లేకుండా ఇలాటే విద్యా సంవత్సరం కొనసాగితే పదవ తరగతి ఫలితాల మీద తీవ్ర ప్రభావా న్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగార శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్ లు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామాయంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక మార్కెట్ కమిటీ లో సొసైటీ ఛైర్మెన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సరాఫ్ యాదగిరి, మున్సిపల్ ఛైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్‌లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలలోనే దాన్యాన్ని అమ్మాలని కోరారు. ఇందుకు మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2060, కామన్ రకం రూ.2040లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, తహశీల్దార్, ఎంపిడివో ఉమాదేవి, సొసైటీ డైరెక్టర్‌లు పోచమ్మల ఐలయ్య, దేవుని నర్సింలు, నరేందర్, సీఈవో పుట్టి నర్సింలు (గజ్జెల్), వెంకటస్వామితో పాటు రైతులు పాల్గొన్నారు.

## హద్నూర్‌లో రుద్రాభిషేకం పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిష్టనియమాలతో భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. కార్తీక మాసంలో గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో కొలవున్న శివలింగానికి గ్రామానికి చెందిన భక్తులచే రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఇందులో భాగంగా కార్తీక మాసంలో 8వ రోజైన బుధవారం గ్రామానికి చెందిన చాకలి రాములు కుటంబ సభ్యులు ఆలయ అర్చకులు శివమూర్తిస్వామి, సిద్దయ్యస్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు.

## షార్ట్ వీడియోతో పాపులర్ అయిన నీతూనాయక్

భారతదేశంలో నెంబర్‌వన్ షార్ట్ వీడియో యాప్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేపేరు మోజ్. చాలామంది ఔత్సాహికులు తమ టాలెంట్ నిరూపించుకునేందుకు మోజ్‌యాప్‌లో షార్ట్ వీడియోలు చేస్తుంటారు. అలా వీడియోలు చేసి చాలామంది పాపులర్ అయ్యారు. అలాంటి వారిలో ఒకరు నీతూ నాయర్. ఇప్పుడు పిఎఎ ఒరిజినల్స్ నిర్మించిన డియర్ తారలో కీలక పాత్రలో నటించింది.డియర్‌తార కూడాసూపర్‌హిట్ అవ్వడంతో నీతూనాయర్‌కు మంచి గుర్తింపు వచ్చింది.

# దళారులకు అమ్ముకొని దగాపడొద్దు

## - కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి
## డిసిఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి


మన్‌సాన్‌పల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం


వెండికోల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి అధ్యక్షుల దృశ్యం

**జోగిపేట, నవంబర్ 02,ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని లాభ పడాలని డిసిఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి, రోళ్లపాడు, చింతకుంట, అన్నాసాగర్, నాదులాపూర్, మాసానిపల్లి, కొండారెడ్డిపల్లి, సాయిబాన్‌పేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో క్వింటాలుకు రూ.2060 ఇస్తారని ఆయన పేర్కొన్నారు. అయితే ధాన్యం తేమ లేకుండా, చెత్త లేకుండా తీసుకురావాలని సూచించారు. దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోవొద్దని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఇచ్చిన రైతులకు డబ్బులు కూడా త్వరగానే అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలయ్య, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ పి.నారాయణ, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మానిక్‌రెడ్డిలతో పాటు ఐకెపి, డిసిఎంఎస్, పిఏసిఎస్‌లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### చౌటకూరులో..

**చౌటకూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకట కిష్టాపూర్, వెండికోల్, ఉప్పరి గూడెం, బొమ్మారెడ్డిగూడెం,లక్ష్మిసాగర్, పోసానిపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి తహసీల్దార్ కిష్ట య్య, ఎంపిడిఓ మధులతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యాంను 2060 రూపాయలకు, కామన్ గ్రేడ్ ధాన్యంను 2040 రూపాయలకు కొనుగోలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామైఖ్య సంఘాల మహిళలు, రైతులు, ఐకెపి సిబ్బంది ఏటిఎం శివలక్ష్మీ, సిసిలు శ్రావణ్, శేఖర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


జంమ్గి (కె)లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


ఖాజాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

### కంగ్టిలో..

**సంగారెడ్డి, నవంబర్ 2, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని తడ్కల్, ఘనపూర్, జంమ్గి (కె) గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు బుధవారం నాడు కంగ్టి ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కోట ఆంజనేయులు, సర్పంచ్ గడ్డం మనోహర్, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుండి నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే విధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని, తెలంగాణ ప్రభుత్వం ప్రతి పంటకు గిట్టుబాటుధర కల్పిస్తుందని, రైతులు తమ పట్టాపాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్‌లు తీసుకొని వరికొనుగోలు కేంద్రాలకు రావాలని సూచించారు. అదే విధంగా వడ్లను ఎండబెట్టి తేమ శాతాన్ని తగ్గించి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### టేక్మాల్‌లో..

**టేక్మాల్, నవంబర్ 2, ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను టేక్మాల్ ఎంపీపీ చింతా స్వప్నరవి, తాహిసిల్దార్ హర్దీప్‌సింగ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంఆణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం పర్తిగా కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందన్నారు. మండల పరిధిలోని ఏల్లుపేట, ఎల్పుగొండ, సూరంపల్లి గ్రామాలలో బుధవారం నాడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసేందుకు గాను దేశంలో ఎక్కడ లేని విధంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని వారు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర ఏ గ్రేడ్‌కు 2060 రూపాయలు, బి గ్రేడ్‌కు 2040 ధర ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపడతారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏఓ రాంప్రసాద్, ఏల్లుపేట సర్పంచ్ బోరంచ సాయిలు, ఎల్పుగొండ సర్పంచ్ నారాయణ, టేక్మాల్ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సిర్గాపూర్‌లో..

**సిర్గాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త:** సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఖాజాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు జెడ్పిటీసీ రాఘవరెడ్డి, ఎంపీటీసీ మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి పంటకు మద్దుతు ధర కల్పించి రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే సిఎం కెసిఆర్ ఈ వరి కొనుగోలు క్రేంద్రాల ప్రక్రియను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృషితో ప్రతి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాని, దళారుల చేతుల్లో మోసపోకుడాదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచన మేరకు ఈ సారి గతంలో కంటే అధికందగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిందన్నారు. సిర్గాపూర్ మండల నల్లవాగు కాలువల ద్వారా వివిధ గ్రామాలలో ఎకరాలకు నరు అందిస్తుందన్నారు. వర్షాలు అనుకూలించడం, భూగర్భజలాలు పెరగడం, చెరువులలో పుష్పలంగా నీరు నిల్వ ఉండడంతో మండలంలోని పెద్ద ఎత్తున వరి పంట దిగుబడి పెరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, నాయకులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి


దుండగులను శిక్షించాలంటూ నిరసన చేస్తున్న సంగారెడ్డి మాల మహానాడు నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 2, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా తొరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, దళితరత్న డాక్టర్ బి జనార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కావాలనే కూలగొట్టిన దుండగులను వెంటనే శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేశం, ప్రధాన కార్యదర్శి జె మధుసూదన్, జిల్లా నాయకులు బి మురళి, రిటైర్డ్ టీచర్ రామ్ చందర్, దానయ్య, పద్మారావు, జిల్లా మాల మహానాడు యువజన నాయకులు బి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
### ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు

**నిజాంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అన్నారు. ఈ మేరకు ఆయన వెంకటాపూర్ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2060, మరియు బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 చొప్పున క్వింటాల్ ధాన్యానికి అందిస్తున్నారని, ప్రజలు తమ ధాన్నాన్ని ఆరబెట్టి తేమశాతం మరియు పొల్లు లేకుండా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్‌కుమార్, ఏపీఓ వెంకటస్వామి, దయాకర్, సత్యనారాయణ రెడ్డి, ఐకెపి మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**రామాయంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ, బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నాడు రామాయంపేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ గుండాలు దాడిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరాస తరపున ఇంచార్జిగా ఉన్న పల్ల రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలాగైనా బిజెపి గెలుస్తుందని భయంతో కావాలనే బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై దాడిచేసారన్నారు. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేస్తూ ఓటర్లను మభ్యపెట్టినా, ఇంకా ఏంచేసినా బిజెపి గెలుస్తుందన్నారు.దాదాపు 200 మంది గుండాలు ఈటల రాజేందర్, జము నల పైన దాడి, ప్రచార వాహనాల ధ్వంసం చేయడం దారుణమన్నారు. దీని వెనక పల్ల రాజేశ్వర్‌రెడ్డి తెరాస హస్తం ఉందన్నారు. దీనిని బిజెపి ఖండిస్తుందని, మళ్లీ ఇలాంటి చర్యలు జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాములు, పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కు మార్, కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షుడు దయానందరెడ్డి, శ్యామ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సంగయ్య, యాదగిరి, కార్తిక్, రంగయ్య, శ్రీనివాస్, శేఖర్, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

### నిజాంపేటలో..

**నిజాంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహిస్తున్నటువంటి ఈటెల రాజేందర్ మరియు బిజెపి కార్యకర్తలపైన టీఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు బుధవార నాడు నిజాంపేట మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడులో బిజెపి గెలవడం పక్కా అని అందుకే టీఆర్ఎస్ నాయకులు దాడికి దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధన కార్యదర్శి నరేష్ మహంకాళి, ఉపాధ్యక్షుడు అనుపాటి రాజిరెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రమావత్ కిషన్ నాయక్, మండల కార్యదర్శి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఇఓ అంజయ్య

## విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలి
### ఎంఇఓ అంజయ్య

**చౌటకూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** విద్యా ప్రమాణాల మెరుగకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని మండల విద్యాధికారి డి అంజయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో కొనసాగుతున్న తొలి మెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థుల సామర్థాలు తెలుసుకుని అంతర్జాలంలో నమోదు చేశారు. విద్యార్థులు పాఠశాలకు విధిగా హాజరయ్యేలా చూడాలని, పోషకులతో విద్యార్థుల విషయమై చర్చిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, భాస్కర్, సిఆర్‌పిలు ఆంజనేయులు, మల్లేశం పాల్గొన్నారు.

## రైతులకు కుసుమ విత్తనాల మినికిట్ల పంపిణీ


రైతులకు కుసుమ విత్తనాలను అందచేస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, నవంబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని కిషన్ నాయక్ తండాలో బుధవారం రైతులకు కుసుమ విత్తనాల మిని కిట్లను పంపిణి చేశారు. కుసుమ, శనగ పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, ఏఇఓ సంతోష్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**రామాయంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా దరూరు మండలంలోని రేవులపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి రాడ్డుతో పగుల కొట్టడం హేయమైన చర్య అని రామాయంపేటలోని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం నాడు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహంకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య అంబేడ్కర్ విగ్రహాలపై దాడులు చేస్తూనే ఉన్నారని, అంబేడ్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం, చేతులు విరగొట్టడం చేస్తున్నారని, నిన్నటి రోజున ఏకంగా విగ్రహాన్ని ధ్వంసం చేశారంటే ఇది కావాలనే కుట్ర పూరితమైన ఆలోచనతో దాడులు చేస్తున్నారు. ఇది యావత్ భారత సమాజానికే అవమానమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గద్వాల జిల్లాలోనే ఎక్కువగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం అక్కడ ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఇది రాష్ట్రంలో ఉండబడే దళిత సామాజిక వర్గాలపై దాడిగా పరిగణించాలన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి అట్టి గ్రామాన్ని సందర్శించి అలాగే ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో ఈ దాడి వెనక ఏవైనా దుష్టశక్తులు ఉంటే వాటిని బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి రాజు, లద్ద నర్సింలు, మల్యాల కిషన్, కౌన్సిలర్ అనిల్‌కుమార్, విజయలక్ష్మి, సిపిఎం బాలమణి, సిఐటియు సత్యం, భైరం కుమార్, భైరం సిద్దరాములు, భాస్కర్ తదితరులు ఉన్నారు.


రోడ్డుపై బస్సుల కోసం ధర్నా చేస్తున్న విద్యార్థులు

## బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

**న్యాల్‌కల్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఆర్టీసి అధికారులు నిర్లక్ష్యం మూలంగా తమ చదువులకు ఆటంకాలు కల్గుతున్నాయని విద్యార్థులు ఆందోళనకు దిగిన సంఘటన బుధవారం జహీరాబాద్-బీదర్ రోడ్డుపై మండలంలోని పిజి కళాశాల ఎదురుగా చోటు చేసుకుంది. విద్యార్థుల కథనం ప్రకారం మండలంలోని రేజింతల్, ఖలీల్‌పూర్, మిర్జాపూర్(బి), గంగ్వార్, మెటల్‌కుంట, బసంత్‌పూర్, రజోలా, మామిడ్గి, కల్బేమల్ గ్రామాల నుంచి మండల కేంద్రమైన న్యాల్‌కల్, హద్నూర్ గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చదువు కోసం విద్యార్థులు వందల సంఖ్యలో వెళుతూ ఉంటారు. జహీరాబాద్ ప్రాంతం నుంచి న్యాల్‌కల్, హద్నూర్‌కు వెళ్లేందుకు సరిపడా బస్సులు లేకపోవడం, వచ్చిన కళాశాలల సమయానికి రాకపోవడం, అటుగా బస్సులు వచ్చినా ఆపకపోవడంతో కళాశాలలకు వెళ్లేందుకు నిత్యం నరకం అనుభవిస్తున్నామని విద్యార్థులు ఆందోళన చెందారు. సమయానికి కళాశాలలకు వెళ్లలేక చదువులకు ఆటంకాలు కల్గుతున్నాయని విచారం వ్యక్తం చేస్తూ బుధవారం పిజి కళాశాల ముందు విద్యార్థులు నిరసనకు దిగారు. విద్యార్థుల రాస్తారోకోతో అటుగా వెళ్లే వాహనాలు ఎక్కడివి అక్కడే ఆగిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న హద్నూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులకు రాస్తారోకో విరమించాలని సూచించినా వినకపోవడంతో జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ రజనీ క్రిష్ణ రాస్తారోకో ప్రాంతానికి చేరుకుని విద్యార్థులకు కల్గుతున్న ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంమాని హామి చేయడంతో విద్యార్థులు తమ ఆందోళనను ఆపేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**చౌటకూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు చేరిపోయిన మృతుల కుటుంబాలను అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. బుధవారం తెల్లవారు జాము హైద్రాబాద్‌లోని మోజంజాహి మార్కెట్ నుంచి జోగిపేటకు చెందిన ఫరీద్, ఇర్ఫాన్‌లుపూలను ఆటోలో జోగిపేటకు తీసుకువని వస్తున్న తరుణంలో మండలంలోని తాడ్‌దాన్ పల్లి శివారులో 161వ నాందేడ్-అఖోలా దహదారిపై ఆటోకు ఎదురుగా వస్తున్న బొలేరోర వాహనం ఢీ కొన్న సంఘటనలో ఇరువురు మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరాణ్ యువకుల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. పూల వ్యాపారం చేసుకుని జీవించే యువకులు చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు చేరిపోవడం బాధకల్గిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## ఇనార్బిట్ దుర్గం రన్ కోసం సిద్ధమైన హైదరాబాద్

ఇనార్బిట్ మాల్ ఇప్పుడు హైదరాబాద్‌లో రన్నర్లకు జీవితకాలపు అనుభ వాలను అందివ్వడం కోసం సిద్ధమవుతుంది. ఇనార్బిట్ దుర్గం రన్ 2023ను జనవరి నిర్వహించబోతుంది. నంబర్ 15వ తేదీలోపు రన్ కోసం నమోదు చేసుకునే వారికి 25 శాతం రాయితీతో ఎర్లీ బడ్ ఆఫర్ అందిస్తుంది. 5కెరన్ కు శాతం రూ. 699, 10కె రన్‌కు రూ.1199, 15కెరన్‌కు రూ.1499 (జీఎస్టీతో కలిపి) చెల్లించాలి. ఈ మారథాన్ ఇనార్బిట్ మాల్ వద్ద ప్రారం భమైన దుర్గం చెరువు బ్రిడ్జిపై సాగుతుంది. నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ రూ.1500 విలువైన ఖచ్చితమైన బహుమతి తోపాటు గుడీస్ బ్యాగ్‌ను పొందవచ్చు.